తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్ మహబూబాబాద్

శనివారం 4 జూలై 2026

పేజీలు - 8

## భూ సర్వేతో హద్దుల సమస్యల పరిష్కారం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 3 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆదేశం ప్రకారం జిల్లాలో భూ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రెవెన్యూ గ్రామాల హద్దుల నిర్ధారణతో సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కలుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు మండల తహసిల్దార్ మల్లికార్జున్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను చూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటగా గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ సర్వే సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని, భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా ప్రస్తుతం మోకాలో వినియోగిస్తున్న రోడ్డు (దారిని) సైతం మ్యాపింగ్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు. మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వంటశాల, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని, నాణ్యమైన విద్య అందించే దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

అనంతరం కోటపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను మండల తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి సందర్శించి పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల పనులను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ, విద్య బోధన తీరును పరిశీలించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులను అందిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, రెవెన్యూ రికార్డులతో సరి చూసి దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యంలో పేదల ఇండ్ల కూల్చివేతలా?

- పేదలు గూడు కోసం ఉద్యమించేది కమ్యూనిస్టులే
- గుండ్ల సింగారం వంటా వార్పులో పాల్గొన్న చాడ, తక్కళ్ళపల్లి

**హనుమకొండ ప్రతినిధి జులై 3 (జనం సాక్షి) :** పేదలకు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి రాగానే వారి గూడును కూల్చివేయడం దుర్మార్గమని, ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇండ్ల కూల్చివేతలేనా అని సీపీఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరిధిలోని గుండ్ల సింగారంలోని సురవరం సుధాకర్ రెడ్డి నగర్ లో ఇండ్ల కూల్చివేత జరిగిన విశ్రమించకుండా ఇండ్ల స్థలాలు, గూడు కోసం పేదలు చేపట్టిన భూపోరాటంలో వంటా-వార్పు కార్యక్రమానికి సీపీఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి, తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా పేదలకు భూములు, గృహ వసతి కోసం కమ్యూనిస్టులే నిరంతరం పోరాడు

తున్నారని గుర్తుచేశారు. నిరుపేదలు ఎంతో ఆశతో కాంగ్రెస్‌కు ఓట్లేసి గెలిపిస్తే, నేడు వారి ఇండ్లను కూల్చి రోడ్డున పడేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. నిరుపేదలు నిర్మించుకున్న ఇండ్ల కూల్చివేతలను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని అన్నారు. హనుమకొండ గుండ్ల సింగారంలో సర్వే నెంబర్లు 174,175లలో నేడు చెరువు శిఖం భూమి లేనే లేదని, గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పేదలకు 1360 మందికి ఇంటి స్థలాలు ఇచ్చారని మిగతా 10లో..

## అభివృద్ధే మా లక్ష్యం

- ప్రతి డివిజన్‌కు రూ.10 కోట్లకు పైగా నిధులు కేటాయించాం
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**కాజీపేట, జులై 3 (జనం సాక్షి) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాల ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రోజున రహమత్ నగరలోని మస్జిద్ ఆవరణలో అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి .. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఏబీసీ కేటగిరీ విధానంలో అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయించి అభివృద్ధిని వేగవంతం చేశామని చెప్పారు. గత మూడు సంవత్సరాల్లో నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌కు సుమారు రూ.10 కోట్లకు పైగా అభివృద్ధి నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గతంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు ఉన్న డివిజన్లకు కనీసం రూ.50 లక్షల నిధులు కూడా అందలేదని, ప్రస్తుతం మాత్రం వివక్ష లేకుండా అన్ని డివిజన్లలో సమాన మిగతా 10లో..

## పర్వతగిరి కాంగ్రెస్ పార్టీలో కలకలం

- మండల అధ్యక్ష పదవికి మారడంతో వివాదం..ఎకమవవుతున్న నేతలు
- స్థానిక ఓ నేతపై తీవ్ర విమర్శలు
- పర్వతగిరి మండలంలో త్వరలో మారనున్న రాజకీయ పరిణామాలు...



**పర్వతగిరి, జులై 03 (జనంసాక్షి) :** పర్వతగిరి మండలం కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నాయకుడు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మార్పు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ విషయమై స్థానిక మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు సర్పంచులు వార్డ్ మెంబర్లు ప్రత్యేకంగా సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు.క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా గిరిజన తండాలు మరియు గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులను ఏకం చేయడంలో జాటోత్ శ్రీనివాస్ నాయక్ పోషించిన పాత్ర అసాధారణమైనదని నాయకులు కొనియాడారు. ఆయన మార్పు పార్టీకి పెద్ద లోటని ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీనివాస్ నాయక్ సేవలను పార్టీ అధిష్ఠానం గుర్తించాలని, క్యాడర్‌లో నైరాశ్యం రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు నుండి పార్టీ కోసం రాత్రింబగళ్లు అహర్నిశలు కృషి చేశానని, అయితే ప్రస్తుతం మండల కేంద్రంలో షాడోలా చలామణి అవుతున్న ఒక వ్యక్తితో కలిసి పార్టీని, నిజమైన కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారని జాటోత్ శ్రీనివాస్ నాయక్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ స్థానిక రాజకీయ ఆధిపత్య పోరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆయన,తన తదుపరి రాజకీయ భవిష్యత్తును వారం రోజుల్లో ప్రకటిస్తానని స్పష్టం చేశారు.శ్రీనివాస్ నాయక్ చేసిన ఈ వ్యాఖ్యలు స్థానిక కాంగ్రెస్ వర్గాల్లో, ముఖ్యంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అనుచరులలో పెద్ద చర్చకు దారితీశాయి. ఆయన వారం రోజుల్లో ప్రకటించబోయే కార్యాచరణపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మిగతా 10లో..

# వర్షపు నీరు చేరితే డెంగ్యూ ముప్పు..

## కుబీర్‌లో ఇంటింటికీ తిరిగి సిబ్బంది అవగాహన



**కుబీర్, జూలై 03, (జనంసాక్షి):** కుబీర్ గ్రామపంచాయతీ పరిధిలోని అబాది ప్రాంతంలో శుక్రవారం 'ఫ్రైడే-డ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ, ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ఇండ్ల పరిసరాల్లో పాత మట్టి కుండలు, పాత కూలర్లు, కొబ్బరి బొండాలు, సిమెంట్ గోళాలు వంటి వాటిని బహిరంగ ప్రదేశాల్లో ఉంచకూడదని అధికారులు స్పష్టం చేశారు. వీటిలో వర్షపు నీరు చేరి, డెంగ్యూ దోమలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ పరిశుభ్రత పాటించాలని కోరారు. గ్రామంలో ఎవరూ ప్లాస్టిక్ వాడకూడదని, ప్లాస్టిక్ వ్యర్థాలను ఇంటి ముందున్న మురుగునాళాల్లో వేయరాదని అధికారులు సూచించారు. అలాగే నివాస ప్రాంతాల్లో పెంటకుప్పలు వేయడం నిషిద్ధమని పేర్కొన్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం రూ.1,000 నుండి రూ.5,000 వరకు భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. గ్రామాన్ని ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రజలందరూ గ్రామపంచాయతీకి పూర్తి స్థాయిలో సహకరించాలని అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జాదవ్ మాధవ్, ఉప సర్పంచ్ సూది గంగాధర్, ఏఎన్ఎం మహిజా, ఆశాకార్యకర్త సులోచన గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఎన్యూమరేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**భైంసా, జూలై 3( జనమశాక్షి):** భైంసా పట్టణంలోని రెండు ప్రత్యేక ఎన్యూమరేషన్--పంపిణీ కేంద్రాలను సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం, దరఖాస్తుల స్వీకరణ, పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం కేంద్రాలకు వచ్చిన ఓటర్లతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించడంతో పాటు, దరఖాస్తుల పరిశీలన, పంపిణీ ప్రక్రియలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఈ తనిఖీలో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురుకు నూతన ప్రిన్సిపాల్‌గా కె. వీరస్వామి బాధ్యతల స్వీకరణ



**తొర్రూరు/నెల్లికుదురు జూలై 03 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా కె. వీరస్వామి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కె. వీరస్వామి గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలులో ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడిగా విధులు నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు కళాశాల అభివృద్ధికి కృషి చేసిన అనుభవం ఆయనకు ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపక బృందంతో సమన్వయంగా పనిచేయడం, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణాన్ని కల్పించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ప్రిన్సిపల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పొక్కుల సదానందం, ప్రభుత్వ జూనియర్ కళాశాల పెండిప్రోలు ప్రిన్సిపాల్ రామకృష్ణ, వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులు గణేష్, నయీమ్ పాషా తదితరులు పాల్గొని నూతన ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

## పదవి విరమణ పొందిన అంగన్వాడీ టీచర్స్, ఆయాలకు సన్మానం



**భైంసా , జూలై 03,( జనంసాక్షి)** భైంసా సెక్టార్ పరిధి అంగన్వాడీ కేంద్రాల్లో ఏళ్ల తరబడి అంగన్వాడీ టీచర్లుగా,ఆయాలుగా విధి నిర్వహణలో విశిష్ట సేవలందించి ఇటీవల పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్స్,ఆయాలకు శుక్రవారం సీడీపీఓ అంబ్రిన్ ఫర్హా ఆధ్వర్యంలో భైంసా సి.డి.పి.ఓ భవనంలో ఘనంగా సన్మానించారు.వారి సేవలను కొనియాడుతూ శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని సీడీపీఓ ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## గురువుపై ప్రేమతో విద్యార్థుల భావోద్వేగం



**మహబూబాబాద్,జూలై 03(జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొడుగు నరసయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమం భావోద్వేగంగా సాగింది. దీర్ఘకాలం విద్యార్థులకు సేవలందించిన హెచ్ఎం పొడుగు నరసయ్యను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థినులు వైష్ణవి, జెస్సికా, హేమలత కన్నీటి పర్యంతమయ్యారు. నరసయ్య సార్ తమను విద్యార్థులుగా కాకుండా సొంత తండ్రిలా చూసుకున్నారని, ఎప్పుడూ ప్రేమతో మార్గనిర్దేశం చేశారని తెలిపారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని ఆయన ఇచ్చిన స్ఫూర్తిదాయక సందేశాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటామని విద్యార్థినులు భావోద్వేగంగా చెప్పారు. దాంతో ఉపాధ్యాయ దంపతులు ఇరువురు కన్నీటిపర్వం అయ్యారు.

# అభివృద్ధే మా లక్ష్యం..



**హనుమకొండ ,జూలై 4 ,(జనం సాక్షి. ):** నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాల ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితెలిపారు. శుక్రవారం రోజున రహమత్ నగరలోని మస్జిద్ ఆవరణలో అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఏబీసీ కేటగిరీ విధానంలో అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయించి అభివృద్ధిని వేగవంతం చేశామని గత మూడు సంవత్సరాల్లో నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌కు సుమారు రూ.10 కోట్లకు పైగా అభివృద్ధి నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గతంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు ఉన్న డివిజన్లకు కనీసం రూ.50 లక్షల నిధులు కూడా అందలేదని, ప్రస్తుతం మాత్రం వివక్ష లేకుండా అన్ని డివిజన్లలో సమాన అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్ నుంచి సోమిడి వరకు ప్రధాన రహదారి అభివృద్ధి, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థల ఏర్పాటు, ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులు విస్తృతంగా చేపట్టామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, అధికారులు,ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జీపి బిల్డింగుల నిర్మాణానికి నిధులు మంజూరు

**నల్లబెల్లి, జూలై 0 3 (జనంసాక్షి):** మండలంలోని పలు గ్రామాలలో జీపి బిల్డింగుల నిర్మాణానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం నిధులు మంజూరు చేశారని నల్లబెల్లి మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగరాజు పల్లె, అర్షనపల్లి గ్రామ పంచాయితీల నూతన బిల్డింగ్ నిర్మాణానికి రూ.20 లక్షలు చొప్పున, కొండాపూర్, గుండ్లపహాడ్, ముచ్చింపుల గ్రామాలలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ బిల్డింగులకు రూ.10 లక్షల చొప్పున మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామ పంచాయితీ బిల్డింగుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కాంగ్రెస్ మండల కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

## జడలపేటలో సర్ ఓటర్ సవరణ కార్యక్రమం



**చిట్యాల, జులై 03( జనం సాక్షి):** మండలంలోని జడలపేట గ్రామంలో శుక్రవారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ బూత్ నంబర్ 111 పరిధిలో ఎన్యుమరేటర్ బోనగిరి మమత ఇంటింటికీ తిరుగుతూ ఓటరు సవరణకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఓటర్లు తమ వివరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు లేదా తొలగింపుల కోసం సంబంధిత ఫారాలను సక్రమంగా నింపి నిర్ణీత గడువులోగా సమర్పించాలని ఆమె సూచించారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడంతో పాటు, వివరాలు సరిగా ఉండేలా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## 31 కోట్లతో బాసర అమ్మవారి ఆలయ రూపాంతరం

- ఆదివారం నుండి పునర్నిర్మాణం
- భక్తులకు బాలాలయంలో దర్శనం

**బాసర, జూలై 3 (జనం సాక్షి)** నిర్మల్ జిల్లా భక్తుల ఆరాధ్య దైవం శ్రీ జ్ఞాన సరస్వతి క్షేత్రం మరింత సుందరంగా, భవ్యంగా రూపుదిద్దుకోనుంది. ప్రధాన ఆలయంతో పాటు మహంకాళి ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ ఈవో అంజనాదేవి పత్రికా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ప్రముఖ దాత సురభనేని సునంద ప్రారంభ దశలో 31 కోట్ల రూపాయల వ్యయంతో పునర్నిర్మాణ పనులను చేపట్టనున్నారని తెలిపారు. అదనంగా ఎస్టిమేషన్ పెరిగినా తానే భరించేందుకు దాత సునంద సంసిద్ధత వ్యక్తం చేశారని ఈవో చెప్పారు.



### పూజలు,దర్శనాల షెడ్యూల్ ఇలా

1. శనివారం ఉదయం 9 గంటల నుండి – శృంగేరి పీఠాధిపతుల ఆదేశానుసారం వారి శిష్య బృందం అమ్మవారి ఆలయంలో కళాపకర్షణ పూజలు నిర్వహించనున్నారు.
2. శనివారం యథావిధిగా భక్తులకు అమ్మవారి దర్శనానికి అనుమతి ఉంటుంది.
3. ఆదివారం మధ్యాహ్నం నుండి భక్తులకు ప్రధాన ఆలయంలో దర్శనాలు నిలిపివేయనున్నారు. పునర్నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు బాలాలయంలో యథావిధిగా పూజలు కొనసాగుతాయి.
4. ప్రధాన ఆలయంలో జరిగే నిత్య పూజలు, ఆర్జిత సేవలన్నీ భక్తులకు బాలాలయంలో అందుబాటులో ఉంటాయని ఈవో స్పష్టం చేశారు. క్షేత్ర పునర్నిర్మాణంతో బాసరకు మరింత కళ వస్తుందని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని ఆలయ అధికారులు తెలిపారు.

## నత్తనడకన జాతీయ రహదారి పనులు

- బ్రిడ్జి నిర్మాణం సకాలంలో పూర్తికాక పోతే ప్రజా రవాణాకు, రైతులకు కష్టాలు
- గుత్తేదారు ఇష్టరాజ్యం, అధికారుల పర్యవేక్షణ లేక.
- సిపిఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ

**వాజేడు,జులై3(జనం సాక్షి):** చేరుకూరు నుండి జగన్నాధపురం వరకు 11 కిలో మీటర్ల మేర జాతీయ రహదారి 163 విస్తరణ పనులను, బ్రిడ్జి నిర్మాణాన్ని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించిన అనంతరం బీరెడ్డి సాంబశివ మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టి 2 సంవత్సరాలు గడుస్తున్నా ఈ నాటికీ పూర్తిగా కాలేదని, రోడ్డు నిర్మాణం చేయటానికి అవ ఆవసరం అయినా మనుషులు, యంత్రాలు సరిపడలేకపోవటం, గుత్తేదారు, నిర్మాణనికి తగిన శ్రద్ధ చూపకపోవటం, తో సంవత్సరాలు పడుతుందని, జాతీయ రహదారి కేంద్ర ప్రభుత్వం పరిధి అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడిందని కారణం ప్రముఖ గుత్తేదారు రాష్ట్ర మంత్రి అనుచరులు అవటం తో ఆడిందే అట పాడిందే పాటల ఉందని వీళ్ళ ఇష్టరాజ్యం తో ప్రజలు రైతులు వాహన దారులు నానా ఇబ్బందులు పడుతున్నారు అని వారు మాట్లాడుతూ అన్నారు 11 కిలో మీటర్లు 2 సంవత్సరాలు అయినా పూర్తిచేయకపోతే ఈ కంపిని గుత్తేదారు వందలాది కిలో మీటర్లు ఎలా నిర్మాణం చేపడుతున్నారు అని అది పూర్తి చేయటనికి ఎన్ని సంవత్సరాలు పడుతుందని వారు మాట్లాడుతూ అన్నారు . రహదారి విస్తరణలో చీరు వ్యాపారాలు, ఇల్లు కోల్పోయిన పేదలు సమయం



అడిగితే ఒప్పుకొని అధికారులు, గుత్తేదారు సకాలంలో ఎందుకు నిర్మాణం ఎందుకు చేపట్టటం లేదని వారు మాట్లాడుతూ అన్నారు అనేక మంది ప్రమాదాల బారిన పడుతున్న ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని, ప్రభుత్వ అండదండలు ఉంటే ఎలా అయినా చేయొచ్చా అని వారు మాట్లాడుతూ ప్రశ్నిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు నాయకులు గుగ్గిళ్ల దేవయ్య, జెజ్జరి దామోదర్, రవితేజ లోడిగా గౌవర్ధన్, బాలేశ్వర్ తదితరలు పాల్గొన్నారు

## జిల్లా అధికారులను కలిసిన బెల్లంపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్రావు



**భీమిని జూలై 3 జనం సాక్షి** బెల్లంపల్లి ఎంఎల్ఏ గడ్డం వినోద్ ఆదేశానుసారం గురువారం బెల్లంపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్రావు జిల్లా అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు చంద్రయ్య. రెవెన్యూ అదనపు కలెక్టర్ రాములు మరియు బెల్లంపల్లిసబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ లను మర్యాద మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ మరియు అధికారులకు పూల మొక్కను అందించి మండలంలో ఉన్న సమస్యలను వివరించారు. బెల్లంపల్లి మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం సహకార అందించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన జిల్లా అధికారులు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని విధాల అభివృద్ధికి సహకరిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు వైస్ చైర్మన్ తెలిపారు. స్థానిక సమస్యల గురించి వివరించగా. స్థానిక సమస్యలు ఏమున్నా సహకారం అందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అలాగే మార్కెట్ కమిటీ బెల్లంపల్లి అభివృద్ధి కొరకు ఎల్లవేళలా సహకారాలు అందిస్తామని తెలియజేసినారు.

## పంకెనలో పారిశుధ్యంపై ప్రత్యేక అవగాహన

### తడి, పొడి, శానిటరీ చెత్తను వేర్వేరుగా సేకరించాలి

**(పలిమెల జూలై 3 జనం సాక్షి )** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల మండలంలోని పంకెన గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం పిలుపునిచ్చారు. శుక్రవారం పంకెన గ్రామంలో నిర్వహించిన పారిశుధ్య అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని, చెత్త నిర్వహణపై గ్రామస్తులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాగె వైకుంఠం మాట్లాడుతూ... ఇండ్ల నుంచి వెలువడే వ్యర్థాలను రోడ్లపై వేయకుండా, వాటిని మూడు రకాలుగా వర్గీకరించి పంచాయతీ సిబ్బందికి అందించాలని కోరారు. అదేవిధంగా వంటగది వ్యర్థాలు, కుళ్ళిన కూరగాయలు, పండ్లు, మిగిలిపోయిన ఆహార పదార్థాలను తడి చెత్తగా పరిగణించి వేరుగా ఉంచాలి. దీని ద్వారా నాణ్యమైన సేంద్రియ ఎరువును తయారు చేయవచ్చు. అని అన్నారు. ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, కాగితాలు, గాజు ముక్కలు, ఇనుప



వస్తువులను పొడి చెత్త కింద వేరు చేయాలి. వీటిని పునరుత్పత్తి కి పంపే అవకాశం ఉంటుంది. అదేవిదంగా వాడిన శానిటరీ ప్యాడ్లు, బేబీ డయాపర్లు, మెడికల్ వ్యర్థాలను ఎట్టిపరిస్థితుల్లోనూ తడి, పొడి చెత్తతో కలపకూడదు. వాటిని ఒక కాగితంలో లేదా కవర్లో చుట్టి ప్రత్యేకంగా మున్సిపల్/పంచాయతీ వాహనానికి అందించాలి. దీనివల్ల పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయి అని సూచించారు.

## భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల్లో వేగం పెంచాలి

### కమిషనర్ శివకుమార్ నాయుడు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు, జెన్కో, సింగరేణి సంస్థలకు జరుగుతున్న భూసేకరణ, పునరావాస ప్యాకేజీల అమలులో వేగం పెంచాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు అధికారులను



ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి రెవెన్యూ, సర్వే, జెన్కో, సింగరేణి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. పీఎన్, పీడీ, అవార్డు తదితర ప్రక్రియ పురోగతిపై ఆరా తీశారు. నిర్వాసితులకు అందాల్సిన పునరావాస, పునర్నిర్మాణ ప్యాకేజీలను ఆలస్యం లేకుండా, పూర్తి పారదర్శకతతో అందించాలని సూచించారు. భూసేకరణలో ఆటంకాలు లేకుండా, ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూసేకరణలో ఇబ్బందులు రాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, భూములు సేకరించిన వెంటనే ఇరిగేషన్ శాఖకు అప్పగించాలని తెలిపారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్, సర్వే ఏడీ కుసుమ కుమారి, జెన్కో సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## కూడా భూమి వేలం వివాదంలో భగ్గుమన్న హనుమకొండ నగరం

- ప్రస్తుత చైర్మన్‌లు సవాల్‌కు ప్రతి సవాల్
- ఆలయ ప్రాంగణంలో రెండు వర్గాల మధ్య వాగ్వివాదం
- తడిబట్టలతో ఆలయానికి చేరుకున్న మాజీ కూడా చైర్మన్ ప్రస్తుత కూడా చైర్మన్

**హనుమకొండ ప్రతినిధి జులై 3 (జనం సాక్షి) :** కూడా పరిధిలోని బాలసముద్రం భూముల వేలంలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ నగరంలోని భద్రకాళి ఆలయానికి తడిబట్టలతో నిరసనగా అమ్మవారి దర్శనానికి కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి చేరుకున్నారు మాజీ కూడా చైర్మన్ యాదవ రెడ్డిని వరంగల్ సబ్ డివిజన్ పోలీసులు అడ్డుకోవడం తో పశ్చిమ ఎమ్మెల్యే న్యాయని రాజేందర్ రెడ్డి వాఖ్యలపై మాజీ కూడా చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ భూముల వేలంలో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపించారు కూడా మాజీ చైర్మన్ సవాలుకు కౌంటర్ గా భద్రకాళి ఆలయానికి చేరుకున్న ప్రస్తుత కూడా చైర్మన్ ఇనుగాల వేంకట్రామిరెడ్డి చేరుకొని తడి బట్టలతో స్నానం చేసి ఎలాంటి అవకతవకలు జరగలేదని ఎలాంటి అక్రమాలు జరగలేదని అమ్మవారి సాక్షిగా కూడా చైర్మన్ తెలపడం జరిగింది. దీనితోకాకతీయ పట్టణాభివృద్ధి సంస్థలో రాజకీయ దుమారం – వేలంపాటల వ్యవహారంపై రెండు వర్గాల మధ్య వాగ్యుద్ధం మొదలైంది అనంతరం ప్రస్తుత కూడా చైర్మన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో రూ. 150 కోట్ల కుడా భూమి కబ్జా.. 59 జీఓ బినామీ భూదందాలు, కాళోజీ టెండర్లపై విజిలెన్స్ విచారణ, త్వరలోనే జరిపిస్తామని బీఆర్ఎస్ నాయకులారా.. మీ 10 ఏళ్ల అక్రమాలు, అన్యాయాల చిట్టా బయటపెడతాం అని భద్రకాళి అమ్మవారి సాక్షిగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హెచ్చరించారు మాజీ కూడా చైర్మన్ ఆరోపణలు చేసేటప్పుడు మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌ను



వెంటబెట్టుకునిరా అని సవాల్ విసిరారు రాజకీయ ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఇక సాగవు. బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు అన్నీ బయటకు వస్తాయి. మీ బ్రతుకంతా త్వరలోనే బయటపడుతుంది. ఆరోపణలు చేస్తున్న వారు ముందు తమ హయాంలో జరిగిన ఆర్థిక లావాదేవీలు, కుడా నిధుల వినియోగంపై ప్రజలకు సమాధానం చెప్పాలి. అని అన్నారుబాలసముద్రంలో అత్యంత విలువైన రూ. 150 కోట్ల కుడా ల్యాండ్‌ను బీఆర్ఎస్ నాయకులు అడ్డగోలుగా కబ్జా చేసి, అక్కడ తమ పార్టీ ఆఫీస్ కట్టుకున్నారు. ప్రభుత్వ ఆస్తులను దోచుకున్న చరిత్ర మీది. రాజకీయ ఉనికి కోసం తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరని, బీఆర్ఎస్ నాయకులు చేసిన ప్రతి అన్యాయానికి చట్టపరంగా శిక్ష అనుభవించక తప్పదని కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి స్పష్టం చేశారు.

# ఆదిలాబాద్ మున్సిపాటినీ అగ్రస్థానంలో నిలుపుతాం

## బండారి అనూష చైర్ పర్సన్



**మావల (జనం సాక్షి):** ఆదిలాబాద్ పట్టణమును రాష్ట్రంలోనే అగ్ర స్థానంలో నిలుపుటకు కృషి చేస్తున్నామని బండారి అనూష మున్సిపల్ చైర్ పర్సన్ అన్నారు.శుక్రవారం పట్టణ అభివృద్ధిలో భాగంగా నేడు సుమారు తొమ్మిది వార్డుల్లో రూ. 1.79 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణ పనులకు గౌరవ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారితో కలిసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ, యూఐడీఎఫ్ పథకం ద్వారా ఆదిలాబాద్ పట్టణంలో రూ. 18.70 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో గౌరవ ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గారి సహకారంతో సుమారు రూ. 150 కోట్ల విలువైన మరిన్ని అభివృద్ధి పనులను పట్టణానికి తీసుకురావడానికి కృషి జరుగుతోందని పేర్కొన్నారు.పట్టణంలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి, అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తామని ఆమె హామీ ఇచ్చారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు.అదే విధంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రోహిత్, మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కాలనీ ప్రజలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయల శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనుష తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

## ఎస్ ఓ సుమలత

**చిట్యాల, జులై 03( జనం సాక్షి):** మండల కేంద్రంలోని కేజీబీవీ జూనియర్ కాలేజీలో సిఈసి గ్రూపులో 20 సీట్లు, ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూప్ లో 10 సీట్లు ఖాళీగా ఉన్నావని,పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు, ఈ నెల ఆరో తారీఖున కళాశాలకు వచ్చి నేరుగా స్పాట్ అడ్మిషన్ పొందగలరని, ఎస్ ఓ సుమలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో చిట్యాల కేజీబీవీ ఐఓఈ గా సెలెక్ట్ కావడం జరిగిందని, దీనిలో భాగంగా క్లాట్, లా సెట్ ప్రవేశ పరీక్షలకు సిఈసి విద్యార్థులకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని కేజీబీవీ ఎస్ ఓ సుమలత తెలిపారు.

# విద్యార్థుల హాజరు శాతంను పెంచాలి

## మండల విద్యాశాఖ అధికారిని మానుపాటి పాపమ్మ



**చెన్నారావుపేట, జూలై 3 ( జనం సాక్షి):** విద్యార్థుల హాజరు శాతంను పెంచాలని మండల విద్యాశాఖ అధికారిని మానుపాటి పాపమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మరాయినిపాడ్ లోని ఎస్సి కాలని ప్రాథమిక పాఠశాల , చంద్రుతండ ప్రాథమిక పాఠశాల, జోజిపేట నారాయణ తండా ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు.ప్రీ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ను పెంచాలని తెలిపారు. మధ్యాహ్న భోజనంను మెను ప్రకారం గా వడ్డించాలని తెలిపారు.అందరూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు డిఎస్సిఎఫ్ఆర్ఎస్ హాజరును సకాలంలో వేయాలని అలాగే నూతనంగా పాఠశాలలో చేరే విద్యార్థులను యూ డైస్ ప్లస్ యాప్ లో నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నాగోతు శౌరీలు, పవన్ కుమార్, ఉమాదేవి, మాధవి, సీఆర్పీ గుగులోతు బాలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలే లక్ష్యం..

## అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు: ఎంపీ గోడం నగేశ్



**నిర్మల్ బ్యూరో, జూలై 3: (జనంసాక్షి )** జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎంపీ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇండ్లు, పీఎం కిసాన్, విద్య, వైద్యం, రేషన్ పంపిణీ, రహదారులు, విద్యుత్, అంగన్‌వాడీలు తదితర శాఖల పనితీరును సమీక్షించారు. ఉపాధి హామీ పనులు, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు చేసి ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లాలో రెవెన్యూ మ్యాప్‌లు లేని గ్రామాల్లో సర్వేలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అధికారులు జిల్లాలో 1.74 లక్షల జాబ్‌కార్డుదారులకు ఉపాధి కల్పిస్తున్నట్లు, ఇందిరమ్మ ఇండ్ల కింద 2,136 గృహాలు పూర్తి చేసినట్లు, పీఎం కిసాన్ ద్వారా 53 వేల మంది రైతులకు రూ.32 కోట్ల సాయం అందించినట్లు, అలాగే ప్రతి నెల 2.49 లక్షల రేషన్ కార్డుల ద్వారా ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

# రోడ్ల కోసం భిక్షాటన

## కుబీర్‌లో తెలంగాణ ఉద్యమకారుడి వినూత్న నిరసన



**కుబీర్, జులై 03, (జనంసాక్షి):** కుబీర్ మండలంలోని కస్రా డోదర్నా, సిరిపెల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాలకు వెళ్లే రోడ్డులు గుంతలమయంగా మారి, ప్రజలు నరకయాతన పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని తెలంగాణ ఉద్యమకారుడు కొత్తూరు శంకర్ మండిపడ్డారు. ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా ఆయన శుక్రవారం మండల కేంద్రంలో వినూత్నంగా భిక్షాటన చేపట్టారు. స్థానిక వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను గాలికొదిలేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించేందుకే ఈ కార్యక్రమం చేపట్టానన్నారు. భిక్షాటన ద్వారా సేకరించిన సొమ్మును ప్రభుత్వానికే అందజేస్తానని, ఆ డబ్బులతోనైనా వెంటనే రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# బాకీ బియ్యం వెంటనే ఇవ్వాలి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రబీ 2022-23 సీజన్‌లో బాకీ ఉన్న బియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనైనా సరఫరా చేయాలని డిఫాల్టర్ మిల్లర్లకు టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీ ప్రభాకర్ హెచ్చరించారు. శుక్రవారం భూపాలపల్లి కలెక్టరేట్‌లో డిఫాల్ట్ మిల్లర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. 100శాతం బియ్యం సరఫరా, 25శాతం పెనాల్టీ వసూలు, వేలం వేసిన వడ్ల రికవరీపై సమీక్షించారు. మిల్లర్లు బకాయిలు విస్మరిస్తే చట్టపరమైన చర్యలతో పాటు రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాములు, డిఎస్ఓ కిరణ్ కుమార్, ఏఎస్ఓ వేణుగోపాల్, డీటీలు రాజు, సురేందర్ పాల్గొన్నారు.

# పిఆర్‌టియు సభ్యత్వ నమోదు ప్రారంభం




**చిట్యాల, జులై 03( జనం సాక్షి):** మండలంలో పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని నవాబుపేట, కైలాపూర్, సిఆర్ పల్లి,ఏలేటి రామయ్య పల్లి,శాంతినగర్ పాఠశాలలలో ప్రారంభించామని మండల పిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాస్,సూదం సాంబమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పైన విద్యారంగ సమస్యల పైన రాజీలేని పోరాటం పిఆర్టియు సంఘం చేస్తుందని మాట్లాడుతూ పెండింగ్ డీఏలను త్వరలోనే ఒక మంచి పిఆర్సి ఫిట్మెంట్ను కచ్చితంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం చేత అందించే విధంగా పి ఆర్ టి యు జిల్లా శాఖ రాష్ట్ర శాఖ ఎనలేని కృషి చేస్తుందని మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా పిఆర్టియు చిట్యాల మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ మాట్లాడుతూ వెంటనే హెల్త్ కార్డులను జారీ చేయాలని పెండింగ్ సిపిఎస్ డి ఏ ఏరియాస్ లను వెంటనే విడుదల చేయాలని మాట్లాడడం జరిగింది . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సూదం సాంబమూర్తి,మారం తిరుపతిరెడ్డి, చక్రపాణి హరిప్రసాద్,ఆదర్శ్,దశరథం తదితరులు పాల్గొన్నారు.

# విలేకరులకు చేదు అనుభవం

## గడువు ముగిసిన వాటర్ బాటిల్స్ పంపిణీ



**నిర్మల్ జూలై3 జనం సాక్షి:** కలెక్టరేట్ ఆఫీసులో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన దిశ కార్యక్రమానికి హాజరైన విలేకరులకు చేదు అనుభవం ఎదురైంది.గడువు ముగిసిన వాటర్ బాటిల్స్ అక్కడి సిబ్బంది పంపిణీ చేశారు.అక్కడి విలేకరులు గడువు తేదీనీ గమనించడం తో అందరూ ఒక్కసారిగా కంగుతిన్నారు.అదే విషయమై విలేకర్లు పంపిణీ చేసిన సిబ్బందిని అడగక చేసుకోలేదని నిర్లక్ష సమాధానం ఇచ్చి తిరిగి కొత్త వాటర్ బాటిల్స్ అందించారు.గడువు ముగిసిన బాటిల్స్ పంపిణీ చేసిన వారిపై చర్యలు తీసుకొని.ఇంకోసారి పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## బిఎల్ఓలను పెంచి ఓటర్ల జాబితా సవరణ పూర్తి చేయించాలి

### -పుల్ల మల్లయ్య



**చిట్యాల, జులై 03( జనం సాక్షి):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దేశ రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల సవరణ జాబితా దీూా ల ద్వారా సవరణ జాబితా చేయిస్తున్నా మండల జిల్లా రాష్ట్ర ఎన్నికల అధికారులు చిట్యాల మండల కేంద్రం తో పాటు ఇతర పెద్ద గ్రామ పంచాయితీ లలో అదనంగా దీూా లను పెంచి ఓటర్ల జాబితా సవరణ పూర్తి చేయించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పుల్ల మల్లయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించారని అన్నారు . గతంలో 2002లో చేసిన ఓటర్ల సవరణ ఇప్పుడు చేయటం సంతోషకరమన్నారు దీని ద్వారా దొంగ ఓట్లు డబల్ ఓట్లు తెలిసిపోతాయనీ వాటిని తొలగిస్తారని తెలిపారు. చిట్యాల పెద్ద గ్రామ పంచాయితీ లో ఓటర్లు ఎక్కువగా ఉన్నందున అదనంగా ఇద్దరు దీూా లను పెంచాలని ఇతర పెద్ద గ్రామ పంచాయితీలలో కూడా అదనంగా బీఎల్వోలను పెంచాలని కోరారు. చిట్యాల గ్రామపంచాయతీలో ప్రస్తుతం ఉన్న 4గురు దీూా లలో ఇద్దరు ఆశ వర్కర్లు ఇద్దరు అంగన్వాడి టీచర్లు నలుగురు మహిళలను పెట్టడం సరి అయినది కాదన్నారు . రాష్ట్ర జిల్లా మండల సంబంధించిన ఎన్నికల అధికారులు సక్రమంగా ఓటర్ జాబితా సవరణ పూర్తి చేయించకపోతే చాలా ఓట్లు తగ్గే అవకాశం ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మండల తహసిల్దార్ వసంత రావు అదనంగా ఇద్దరు దీూా లను పెంచి సవరణ జాబితా తయారు చేయించాలని ఈ సందర్భంగా కోరారు.

## ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన మండల అధ్యక్షులు



**గోవిందరావుపేట జులై.( జనం సాక్షి ):03.07.26.** శుక్రవారం రోజున గోవిందరావుపేట మండలం,మొట్లగూడెం.గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాజెక్ట్ నగర్. గ్రామంలో మాజీ సర్పంచ్ సనప సమ్మయ్య. నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ మహోత్సవానికి ముఖ్య అతిథిగా. గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ.హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పాలడుగు వెంకటకృష్ణ.మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కలలు నిజమవుతున్నాయని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,కన్నయ్య,కిరణ్,శ్రావణ్,సతీష్ రెడ్డి,శివ,పాల్గొన్నారు.

## సైడ్ డ్రైనేజ్ కాలువల నిర్మాణం చేపట్టాలి



**చిట్యాల, జులై 03(జనం సాక్షి ):** మండల కేంద్రంలోని, యూనియన్ బ్యాంక్ నుండి గ్రోమోర్ సెంటర్ వరకు ఇరువైపులా షాపుల ముందు, సైడ్ డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టాలని షాప్ యజమానులు అన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం వచ్చిందంటే చాలు, మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా,వర్షపు నీరు నిలువ ఉండడం చేత, వ్యాపారస్తులకు ఇబ్బందికరంగా మారిందని, వర్షపు నీరు నిలవడంతో దోమలు, ఈగలు, వాలి తురుగంధమైన వాసన తో పాటు, డెంగ్యూ, మలేరియా, వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం పొంచి ఉందన్నారు. వర్షపు నీరు రోడ్డు కిరువైపులా నిలవడం మూలంగా, వ్యాపారస్తులకు శాపంగా మారిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామ సర్పంచ్ , చొరవ తీసుకొని సైడ్ డ్రైనేజీ కాల్వల నిర్మాణం చేపట్టాలని అన్నారు. వర్షం వచ్చిందంటే చాలు షాపు ముందు నీరు నిలవడంతో వ్యాపారస్తులకు షాప్ కు వెళ్లే కస్టమర్లకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు చొరవ తీసుకొని డ్రైనేజ్ కాలువల నిర్మాణం చేపట్టాలి – చిరు వ్యాపారి ఉప్పుల శశి .

## డిజిటల్ మోసాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి

### డిసిసి బ్యాంక్ మేనేజర్ యాకూబ్ పాషా




**నల్లబెల్లి, జులై 03(జనంసాక్షి):** డిజిటల్ రూపంలో జరిగే మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిసిసి బ్యాంక్ మేనేజర్ యాకూబ్ పాషా అన్నారు. మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో డిసిసి బ్యాంక్ నల్లబెల్లి శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాన్ని సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి రవీందర్ అధ్యక్షతన నాబార్డ్ వారి ఆర్థిక సహకారం తో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు అందిస్తున్న సేవలపై కళాజాత బృందం వారిచే పాటల రూపంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం యాకూబ్ పాషా మాట్లాడుతూ బ్యాంక్ అందిస్తున్న ప్రత్యేక డిపాజిట్ పథకం రాణి రుద్రమ ద్వారా 444 రోజులకు 8.10% వడ్డీ రేటును ఇస్తున్నామని తెలిపారు. ఇది అన్ని కమర్షియల్ బ్యాంక్ లు అందిస్తున్న వడ్డీ కన్నా అధికమని పేర్కొన్నారు. నెల నెల చేసే చిన్న మొత్తాల పొదుపు, ప్రధానమంత్రి జీవనజ్యోతి, జీవన సురక్ష బీమా పథకాల ద్వారా రెండు లక్షల ఆర్థిక భద్రత పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ వెంకటరమణ, రవితేజ, గ్రామస్తులు శ్రీనివాస్, రాజ్ కుమార్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 10న విద్యాసంస్థల బంద్‌కు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ పిలుపు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** విద్యారంగ సమస్యల పరిష్కారానికై జూలై 10న విద్యాసంస్థలు బంద్ నిర్వహిస్తామని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నేతలు ప్రకటించారు. భూపాలపల్లి రావినారాయణరెడ్డి భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సంక్షేమ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు లేవని, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తోందని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, హాస్టళ్లలో సౌకర్యాలు కల్పించాలని, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. జూలై 10 బంద్‌లో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉల్లేరావు బన్నీ, స్మరణ్, రాజుల శివ, దొగ్గల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు



**మహబూబాబాద్ బ్యూరో, జూలై 03 (జనం సాక్షి):** వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమీషనర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మహబూబాబాద్ మండలంలోని శనిగపురం తండా, బోడ గుట్ట తండా, నడివాడ, గడ్డి గూడెం తండా మరియు అనంతారం గ్రామాలలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ టీంలు సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగింది.ఈ దాడుల్లో అనంతారం కు చెందిన లక్ష్మీ, గూడెం తండాకు చెందిన కౌసల్య, బోడ గుట్ట తండాకు చెందిన భద్రు అను ముగ్గురు ముద్దాయిలపై కేసు నమోదు చేసి,17 లీటర్ల నాటుసారా మరియు 10కిలోల పటిక స్వాధీనం చేసుకొని 1200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగిందనీ తెలిపారు. అనంతరం ముద్దాయిలను తాహసిల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఈ దాడులలో ఎక్సైజ్ సి ఐ లు చిరంజీవి, నాగేశ్వరరావు, నీరజ, చంద్రశేఖర్ మరియు ఎక్సైజ్ ఎస్సై లు కిరీటి, మౌనిక మరియు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుల్ లు సంపూర్ణ , గోపి మరియు బలరాం మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భూపాలపల్లి మున్సిపాలిటీలో డ్రై డే - ఫ్రై డే.



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు భూపాలపల్లి మున్సిపాలిటీలో శుక్రవారం "డ్రై డే – ఫ్రై డే" కార్యక్రమం నిర్వహించారు. రాంనగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులకు డ్రై డే – ఫ్రై డే ప్రాముఖ్యతను వివరించారు. పట్టణంలో నీటి నిల్వలు, మురికి గుంటలు లేకుండా చూసుకోవాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎల్. విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ కె. ఉదయ్ కుమార్, 16వ వార్డు కౌన్సిలర్ జ్యోతుల మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

### డీసీసీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్



**తాండూర్, జూలై 03(జనం సాక్షి)** ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతామని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున నర్సాపూర్ గ్రామంలో (సీసీ రోడ్ల) పనులను ప్రారంభించడం జరిగింది. సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వినోద్ సహకారంతో ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మరియు ఉప సర్పంచ్లు కాపర్తీ సుభాష్, దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాణిక్ రావు భగవంతు రావు లచ్చు పటేల్ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎం.పి గోడశీ నాగేష్ సమక్షశీలో బీజేపీలో భారీ చేరికలు

**భైంసా , జూలై 03, (జనంసాక్షి).** భైంసా పట్టణంలోని ఎస్.ఎస్ జిన్నింగ్ కార్యాలయంలో శుక్రవారం బీజేపీ పార్టీ లో భారీ చేరికలు జరిగాయి. స్థానిక పార్లమెంట్ సభ్యులు గోడెం నాగేష్,ఎమ్మెల్యే రామారావు పటేల్ సమక్షంలో హిందూ వాహిని మాజీ పట్టణ అధ్యక్షులు ఆకుల రంజిత్ ఆధ్వర్యంలో దాదాపు 70 మంది యువకులు బీజేపీ లో చేరారు.ఈ సందర్భంగా ఎంపీ,ఎమ్మెల్యే నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తాడిచర్లలో అక్రమంగా వెలిసిన ప్లాట్స్ కొనరాదు

### పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి



**మల్హర్,జూలై03(జనంసాక్షి)** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీ పరిది లోని కాపురం శివారులో అక్రమంగా వెలిసిన వెంచర్లలో ప్రజలు ప్లాట్స్ కొనరాదు అని తాడిచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం రోజు తాడిచర్ల గ్రామపంచాయతీ పరిధిలో కాపురం శివారులో అక్రమంగా వెలిసిన వెంచర్లో బోర్డ్స్ తీసి వేయడం జరిగింది. అక్రమ వెంచర్లలో ప్రజలు ఎవరు కూడా ప్లాట్స్ కొని మోసపోరాదు అని ప్రజలను హెచ్చరించారు.ప్లాట్స్ కొనే ముందు గ్రామపంచాయతీ నీ సంద్రించి పర్మిషన్ ఉన్న వాటిలో మాత్రమే ప్లాట్స్ కొనుగోలు చేయాలి అని అన్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎవరు కూడా అనుమతి లేకుండా అక్రమ వెంచర్లు ఏర్పాటు చేయరాదు. అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకొనబడును అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నారావుపేట సొసైటీ చైర్మన్‌గా భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట, జూలై 3 ( జనం సాక్షి):** చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ గా భూక్య గోపాల్ నాయక్ నామినేటెడ్ అయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో సీఈవో చిట్టె రవి చైర్మన్ భూక్య గోపాల్ నాయక్, కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో సొసైటీ చైర్మన్ పదవి ఇచ్చిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సొసైటీ అభి వృద్ధికి కృషి చేస్తు ప్రభుత్వానికి రైతులకు వారధిలా పని చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు కేతిడి వీరారెడ్డి, ఆవుల రాములు, జున్నుతుల మహేందర్ రెడ్డి, చిప్ప లక్ష్మణ్, బిళ్ళ ఇంద్రారెడ్డి, ననుమాస వీరస్వామి, టిక్క రాజు, వట్టె స్వరూప, కందిక విజయ, భూస నర్సింహారాములు, బాణోత్ రఘులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, సొసైటీ సిబ్బంది, పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు అవగాహన కల్పించిన షీ టీమ్ అధికారులు



**చెన్నారావుపేట, జూలై 3 ( జనం సాక్షి ):** వరంగల్‌కు చెందిన షీ టీం అధికారులు శుక్రవారం చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, బాలికల భద్రత, వేధింపుల నివారణ, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు,100 లేదా 1091, చట్టపరమైన రక్షణలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థినులు నిర్భయంగా తమ సమస్యలను తెలియజేయాలని ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే షీ టీం లేదా పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మానుపాటి పాపమ్మ, ఉపాధ్యాయులు, షీ టీం అధికారులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పశువులలో ముద్ద చర్మ వ్యాధికి నివారణ టీకాలు



**శాయంపేట, జూలై 3( జనం సాక్షి)** శాయంపేట మండలంలోని మైలారం గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ నూనె దివ్య తిరుపతి అధ్యక్షతన నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పశు వైద్య శిబిరంలో పశువులకు వచ్చే ముద్ద చర్మ వ్యాధికి నివారణ టీకాలు పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ వేయడం జరిగింది. అనంతరం పశువైద్యాధికారి మాట్లాడుతూ..ముద్ద చర్మ వ్యాధి తెల్లని పశు వుల్లో ఎక్కువగా ప్రబలుతుందని అన్నారు. ఇది అంటువ్యాధి అని వ్యాధి సోకిన పశు వుల్లో ముద్దలు ముద్దలుగా పొక్కులు వస్తాయని, అవి చిట్లి సోనలాగా కారి పుండ్లు ఏర్పడతాయి అన్నారు. విపరీతమైన జ్వరం సోకి పాల దిగుబడి ,ఉత్పత్తి వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. వ్యాధి తీవ్రమైతే పశువులు చనిపోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. అందువల్ల రైతులందరూ పశు వులకు టీకాలు వేసుకొని రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో చెత్త శుద్ధి

### మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్



**జనగామ, జులై 3(జనంసాక్షి ):** జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ఉన్న పత్తి యార్డు లో గతంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐకెపి కొనుగోలు కేంద్రాలు ద్వారా రైతులకు సేవలు అందించిన విషయం తీసిందే. ఈ ప్రక్రియలో భాగంగా పత్తి యార్డు లో రాళ్ళు, తాలు మరియు చెత్త పేరుకు పోగా ఈరోజు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఏఎంసి సిబ్బంది ద్వారా క్లీన్ చెత్త తొలగించే చేసే కార్యక్రమం పనిలో నిమగ్నం అయినారు. ఈ సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిబనుక శివరాజ్ యాదవ్‌లి మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డుకి వచ్చిన ప్రతి రైతుకి గతంలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది. మరియు కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసే కార్యక్రమంలో సిబ్బంది నిమగ్నం అయినారు అని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు పాలనపై స్పష్టమైన విజన్ లేదు

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టమైన విజన్, ప్రణాళిక లేదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి విమర్శించారు. శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, అప్పులపై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితి దారుణంగా ఉందని, పోస్టుమార్టం గది వద్ద అవయవాలను కుక్కలు పీక్కుతింటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు నిలిచిపోయాయని, భూపాలపల్లి బైపాస్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు కూడా ఆగిపోయాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా మేల్కోవాలని, లేకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమీనాబాద్ సొసైటీ చైర్మన్‌గా మొగిలి వెంకట్ రెడ్డి

### ప్రమాణ స్వీకారం చేసిన నూతన కమిటీ సభ్యులు



**చెన్నారావుపేట, జులై 3 ( జనం సాక్షి):** మండలంలోని అమీనాబాద్ సొసైటీ చైర్మన్ గా పాపయ్యపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి నామినేటెడ్ అయ్యారు. శుక్రవారం అమీనాబాద్ సొసైటీ కార్యాలయంలో సీఈవో పులి రమేష్ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నా పైన నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సొసైటీ అభి వృద్ధికి కృషి చేస్తు ప్రభుత్వానికి రైతులకు వారధిలా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్, ఊరుగొండ లింగ స్వామి, మంద యాకయ్య గౌడ్, భూంపల్లి ప్రసాద్, మంద సోమయ్య, అంబాల రవి, రాధారపు బిక్షపతి, పెంతల రమ, జోరు వీరయ్య, భూక్య నీల, పొనుగంటి వీరమ్మ, దారావత్ భద్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకే ప్రాధాన్యత ఎక్కువ

### ప్రధానోపాధ్యాయులు పి గంగు




**గోవిందరావుపేట,జులై. (జనం సాక్షి ). 03.07.26.** గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలలో 2026- 27వ విద్య సంవత్సరానికి గాను పూర్తిస్థాయిలో అడ్మిషన్లు అయినాయి అన్నారు ప్రధానోపాధ్యాయులు పి గంగు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువ మక్కువ చూపుతున్నారని,ఆధునిక బోధనలతో,మంచి పౌష్టికాహారాన్ని అందిస్తూ ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధిలో ఉన్నందుకే తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చదివించడానికి ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు అని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆశ్రమ బాలుర పాఠశాలలో పిల్లల్ని చేర్పించడానికి వారి తోటి సిబ్బందితో సహా. గోవిందరావుపేట,తాడువాయి.ఏటూరునాగారం. మండలంలో పిల్లలు ఉంటున్న గ్రామాలలో తిరుగుతూ పిల్లల తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లి పిల్లలు చేర్పించాలని కోరుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి తీరును వివరిస్తూ ఈ విద్య సంవత్సరానికి పిల్లలు అధిక సంఖ్యలో చేరడం వలనే నో అడ్మిషన్ బోర్డ్ పెట్టాల్సి వచ్చిందన్నారు. ఈ పాఠశాలలో పిల్లలు ఇంతమంది చేరడానికి గల కారణమైన తోటి ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపినారు.

## ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

- త్రాగునీటి సౌకర్యం లేకుంటే ఎట్లా?
- ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకుంటే విద్యార్థులు ఇలా వస్తారు?
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్



**కమలాపూర్ జూలై 03 (జనం సాక్షి) :-**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి వరకు కూడా విద్యార్థులకు యూనిఫామ్ ఇవ్వలేదని, మధ్యాహ్నం భోజనం తర్వాత తాగడానికి మంచి నీళ్లు కూడా లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. అధికారులు ఇలా చేస్తే విద్యార్థులు ఎలా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించడానికి వస్తారని ప్రశ్నించారు. కమలాపూర్ మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**నూగూర్ వెంకటాపురం జూలై 3(జనం సాక్షి ):-** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో సహకార సంఘ కార్యదర్శి ఆర్వివి సత్యనారాయణ ఆధ్వర్యంలో రైతులకు, సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సహకార సంఘం కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను మేరుగైనా ధరలకు విక్రయుంచాలని, వ్యవసాయ ఇన్పుట్లను తక్కువ ధరలకు పొందాలని తెలిపారు. వ్యవసాయాన్ని లాభదయాకంగా మార్చడంలో ఎఫ్ పి ఓ ల పాత్ర కీలకమని తెలిపారు. ఈకార్యక్రమంలో మేనేజర్ కె నరసింహ రావు, సూపర్ వైజర్ సుధాకర్,రైతులు, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ నిల్వ కేంద్రాలకు తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి.**



**ములుగు ప్రతినిధి, జులై 03(జనంసాక్షి).** సిఎంఆర్ నిల్వ కేంద్రాలకు తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఎఫ్‌సీఐ జనరల్ మేనేజర్ నేత్ర ప్రకాష్, సంబంధిత అధికారులతో ధాన్యం నిల్వ కేటాయింపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిర్ణీత ప్రమాణాల ప్రకారం సిఎంఆర్ ను నిల్వ కేంద్రాలకు తరలించే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం నిల్వ, రవాణా, మిల్లింగ్ ప్రక్రియల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ధాన్యం సిఎంఆర్ నిర్వహణలో పారదర్శకత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, డిఎం కృష్ణవేణి, డిటిసి యస్ విజయ్ కుమార్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లారీ అసోసియేషన్‌లో సమస్యలు పరిష్కరిస్తా

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.
- భూపాలపల్లిలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** లారీ అసోసియేషన్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ది కాకతీయ లారీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పులి వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ లారీ యజమానుల అసోసియేషన్ కు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని చెప్పారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవన నిర్మాణానికి తనవంతుగా ఐదు లక్షలు అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానని, భూమి సమస్య కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సింగరేణి ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి స్థల పరిశీలన చేసి, ఆటోనగర్ తరహాలో లారీలు రోడ్లపై ఉండకుండా ఒకే చోట ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రోడ్లపై వాహనాలు నిలిపివేయకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని ఆయా శాఖ అధికారులతో మాట్లాడి బొగ్గు టెండర్లతో పాటు, మార్క్ ఫెడ్, సివిల్ సప్లై తదితర శాఖలకు కూడా అవసరమైనప్పుడు లారీలను వినియోగించుకునేలా కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నాలుగు లైన్ల రోడ్డు తొందరలోనే నిర్మిస్తామని, భూపాలపల్లిలో బైపాస్ రోడ్డు కూడా నిర్మిస్తామని చెప్పారు. దేవాలయాలు అభివృద్ధి చేసి టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. ఇప్పటికే కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అంచలంచెలుగా భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కర్తవ్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కౌటం సురేందర్, ప్రధాన కార్యదర్శి బొంతల రాజు, కోశాధికారి చిత్తారి రాకేష్, సహాయ కార్యదర్శి మేకల శ్రావణ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, సంఘం నాయకులు కంకటి రాజవీరు, ముంజాల రవీందర్, నాగపురి సమ్మయ్య, పెరుమాండ్ల తిరుపతితో పాటు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా భోజనం చేయమంటారా

**టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి**



**మహబూబాబాద్,జూలై 03(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పిఆర్సి, పెండింగ్ డిఏలు, పెండింగ్ బిల్లులు పూర్తిస్థాయిలో ఆరోగ్య కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని మల్లారెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన టీఎస్ యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ జూలై 2023 నుండి అమలుపరచాల్సిన రెండో పిఆర్‌సి గడువు మూడు సంవత్సరాలు గడిచిన ఏ మాత్రం పట్టించుకోకుండా కాలయాపన చేస్తూ, పెండింగ్లో ఉన్న ఐదు డిఎలను ప్రకటించకుండా, సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయకుండా పూర్తి స్థాయిలో ఆరోగ్య కార్డు ఇవ్వకుండా, ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ బదిలీలు పదోన్నతులు తదితర సమస్యలపై కేబినెట్లో క్యాబినెట్ మీటింగ్ లో చర్చించకుండా ఎవరు అడగని పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో పాధ్యాయులకు, లెక్చరర్స్ కు, సిబ్బందికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని ప్రచారం చేసుకోవడం సరైనది కాదు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై క్యాబినెట్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో పీఆర్సి నివేదిక తెప్పించుకుని ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్ తో పీఆర్సి అమలు చేయకపోయినా, పెండింగ్ డిఏలు ప్రకటించకపోయిన, పూర్తి స్థాయిలో ఆరోగ్య కార్డులు అమలు చేయకపోయినా తదితర సమస్యలపై ఎటువంటి నిర్ణయం తీసుకొనట్లయితే తదుపరి పోరాట కార్యక్రమాన్ని ప్రకటిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా కార్యదర్శులు వివేక్, హుస్సేన్, మంజుల, హరి నాయక్, సంజీవ, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బండి నర్సింహారావు, కుమార్, రాజశేఖర్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఇచ్చే దిశగా ఇందిరమ్మ పథకం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేద కుటుంబాలకు గృహవసతి కల్పించడానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో బోడిగే అరుణ – అశోక్ దంపతులకు మంజూరైన నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో శుక్రవారం శాసనసభ్యులు పాల్గొని గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో పేదల సొంత ఇంటి కల నెరవేరలేదని, కానీ ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం అందుతోందని పేర్కొన్నారు. గృహ నిర్మాణం ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా వారి సామాజిక స్థాయిలోనూ మార్పు వస్తుందని అన్నారు. అర్హులైన వారందరికీ దశల వారీగా ఇళ్లు మంజూరు చేస్తామని, ఈ విషయంలో ఎలాంటి వివక్షకు తావు లేదని స్పష్టం చేశారు. ఇంటి కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని, ఇప్పుడు సొంత ఇల్లు ఉండడం తమ జీవితంలో మరచిపోలేని రోజు అని లబ్ధిదారులు బోడిగే అరుణ – అశోక్ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. ఇల్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు సబ్సిడీ పత్తి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి



**నెరడిగొండ జులై3(జనంసాక్షి):** రైతులకు సబ్సిడీపై అందజేస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సబ్సిడీపై పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి 192 పత్తి విత్తనాల బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రైతులు సబ్సిడీపై అందజేస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి ఏఈవోలు సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి ఉప సర్పంచ్ గులాబ్ మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ మాజీ జడ్పీటీసీ పందిరి మాజీ పిఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్ మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి మండల కన్వీనర్ శివారెడ్డి, సర్పంచ్ శ్రీకాంత్ సాబ్లే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ఒక్క ఓటు మిస్ అవ్వొద్దు

### ముధోల్‌లో ఓటర్ జాబితా అవగాహన సదస్సు



**ముధోల్, 03 జూలై(జనం సాక్షి)** ఓటు ప్రతి పౌరుడి హక్కు. ఆ హక్కు ఎవరికీ దూరం కాకూడదనే ఉద్దేశంతో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించే సదస్సు ముధోల్‌లో జరిగింది. శుక్రవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి స్థానిక సర్పంచ్ షబానా ఎజాజ్ ఉద్దీన్, జూ అన్వర్ అలీ అధ్యక్షత వహించారు. రెవెన్యూ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ షబానా మాట్లాడుతూ, ఓటర్ జాబితాను పారదర్శకంగా, పకడ్బందీగా రూపొందించ డమే ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రక్రియ విజయవంతం కావాలంటే క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన అవసరమన్నారు. కొత్త ఓటర్ల నమోదు, పేర్ల చేర్పులు, తొలగింపులు, వివరాల సవరణ వంటి అంశాలను ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. ఓటు అనేది రాజ్యాంగం మనకిచ్చిన విలువైన ఆయుధం. ఓటర్ జాబితాలో అర్హులైన ఒక్కరూ మిగిలిపోకూ డదు. పారదర్శక జాబితా తయారీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని జూ అన్వర్ అలీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్‌తో పాటు రెవెన్యూ, అంగన్వాడీ, ఆశా వర్కర్ సిబ్బంది పాల్గొన్నారు. సిబ్బంది ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ వివరాలు సేకరించి, దరఖాస్తులు స్వీకరించనున్నారు.

## తాండూర్‌లో ప్రత్యేక సర్వే కార్యక్రమం



**తాండూర్, జులై03(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా :తాండూర్ మండలంలో మహాలక్ష్మి వాడలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయిలో ఓటరు జాబితా పరిశీలన, దరఖాస్తుల స్వీకరణ, పత్రాల ధృవీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల నుంచి అవసరమైన వివరాలు, ధ్రువపత్రాలను స్వీకరించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను చేపట్టారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌ఓ భారతి, తాండూర్ ఆర్ ఐ పద్మజ, కంప్యూటర్ ఆపరేటర్ దాసరి మహేష్, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా. పెద్దబోయిన శంకర్, బిఎల్ఎలు, పెద్దబోయిన రవీందర్, మేడి శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రై డే రోజు విట్టోలి గ్రామంలో డీఎల్పీవో సర్‌ప్రైజ్ తనిఖీలు



**ముధోల్, 03 జూలై(జనం సాక్షి)** గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మణ్ అధికారులను ఆదే శించారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా ముధోల్ మండలం విట్టోలి గ్రామాన్ని ఆయన ఆకస్మి కంగా సందర్శించారు. గ్రామ కాలనీల్లో కాలినడకన తిరుగుతూ వీధులు, మురుగు కాలువలు, బహిరంగ ప్రదేశాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లె ప్రగతి పనుల పురోగతి, తడి-పొడి చెత్త సేకరణ, సెగ్రిగేషన్ షెడ్ నిర్వహణ, స్మశాన వాటిక పరిస్థితి, హరితహారంలో పెంచుతున్న మొక్కల సంర క్షణ తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శి రాజు నుంచి ఆయన వివరాలు తెలుసుకున్నారు. పంచా యతీ రికార్డులను కూడా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. డీఎల్పీవో లక్ష్మణ్ మాట్లాడుతూ, వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంద ని, అందుకే పరిసరాల పరిశుభ్రతకు అత్యధిక ప్రాధా న్యత ఇవ్వాలని సూచించారు. "పారిశుద్ధ్యం లోపించ కుండా రోజూ పర్యవేక్షణ ఉండాలి. ప్రజల ఆరోగ్యమే మన బాధ్యత" అని అన్నారు. ఈ తనిఖీల్లో సర్పంచ్ రుచిత దిగంబర్, ఉప సర్పంచ్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి నిష్క్రమణ

### రువ్వి సర్పంచ్ నక్క మల్లేష్ కన్నుమూత



**ముధోల్, 03 జూలై(జనం సాక్షి)** ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి అవిరళ కృషి చేసిన ముధోల్ మండలం రువ్వి గ్రామ సర్పంచ్ నక్క మల్లేష్ శుక్రవారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలియగానే రువ్వి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుండే మల్లేష్ సేవలను గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. ఆయన ఆకస్మిక మృతి వార్త తెలుసుకున్న ప్రజాప్రతిని ధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మల్లేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజే స్తూ, వారికి మనోధైర్యం కలగాలని అందరూ ఆకాంక్షించారు. సర్పంచ్ నక్క మల్లేష్ అంత్యక్రియలు శనివారం రువ్వి గ్రామంలో జరగనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

### ఎంపీఓ అనిల్ కుమార్



**తాండూర్, జూలై 03(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా :తాండూరు మండలంలోని రేచిని గ్రామపంచాయతీ కార్యాలయంలో యాప్ ఇన్స్పెక్షన్లో భాగంగా శుక్రవారం రోజున ఎంపీఓ అనిల్ కుమార్ సందర్శిం చారు, అదేవిధంగా పంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా నాలుగు రకాల డబ్బాలను వాడాలని ప్రజలకు అవగాహన కలిగించాలని తెలియజేసినారు , ఎక్కడ కూడా ప్లాస్టిక్ ఉండకుండా తీయించాలని, తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేయాలనీ, పారిశుధ్య పనులలో నిర్లక్ష్యం చూపరాదని, కేంద్ర ప్రభుత్వం నిర్వహించే స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్(ఎస్ ఐ ఆర్) కార్యక్రమం విజయవంతంగా చేపట్టాలని ఆదేశించడం జరిగినది. అలాగే పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతురాజుల రాంబాయి, ఉప సర్పంచ్ కొడిపాక భీమయ్యపశు వైద్యాధికారి శివప్రసాద్, ఆర్ఐ మురళి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పంచాయతీ ఆపరేటర్ కుమార్, దత్తు మూర్తి, మొగిలి శంకర్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

### సింగరేణి అధికారుల

## నిరవధిక నిరసన



**రెబ్బెన, జూలై 03 (జనంసాక్షి)** సింగరేణి అధికారులకు రావాల్సిన పెండింగ్ పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేపిఆర్పి బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ సీఎం ఓఏఐ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు నిరవధిక నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. అధికారులసమన్యాయమైన హక్కులను పరిరక్షించాలని, జూలైలో అమలు చేయాల్సిన వేతన సవరణతో పాటు పెండింగ్ పిఆర్ పి బకాయిలను ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని వారు కోరారు. సింగరేణి సంస్థ అభివృద్ధి, లాభాల సాధనలో అధికారుల పాత్ర ఎంతో కీలకమని, వారి సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని నిరసనకారులు పేర్కొన్నారు. అధికారుల న్యాయమైన డిమాండ్లపై యాజమాన్యం, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## రైతుల జోలికి పోవద్దు

### ఎఫ్ఆర్ఓకు కొయ్యల ఏమాజి విన్నపం



**నెన్నెల, జూలై 3: (జనం సాక్షి)** గత అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూముల్లో అటవీశాఖ అధికారులు జోక్యం చేసుకుని రైతులను వేధించడం, అక్రమ కేసులు నమోదు చేయడం నిలిపివేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, జడ్పీటీసీల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి కోరారు. శుక్రవారం నెన్నెల మండలంలోని కుష్నేపల్లి అటవీ పరిధి క్షేత్రాధికారి (ఎఫ్ఆర్ఓ) పి. దయాకర్‌కు వినతిపత్రం అందజేసి విన్నవం చేశారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ నెన్నెల శివారులోని సర్వే నంబర్లు 671, 672లో సుమారు 1,500 ఎకరాల ప్రభుత్వ భూమిలో గత ముప్పై ఏళ్లుగా అనేక మంది రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వారికి పట్టాలు కూడా మంజూరు చేసిందని, అయినప్పటికీ ఇటీవల అటవీశాఖ అధికారులు జోక్యం చేసుకుని రైతులపై తప్పుడు కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని ఆరోపించారు. రైతులు తమ పొలాలకు వెళ్లకుండా అడ్డుకోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుల హక్కులను పరిరక్షించి వేధింపులు నిలిపివేయాలని కోరారు. అనంతరం అటవీశాఖ కార్యాలయం ఎదుట బాధిత రైతులతో కలిసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శేఖర్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, శైలేందర్ సింగ్, గోవర్ధన్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఈస్ట్‌లో ఎస్ఐఆర్ వేగవంతం చేయాలి

• గడువులోగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలి • జిల్లా కలెక్టర్ డా. సత్య శారద • ట్రాన్స్‌జెండర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి

**వరంగల్ బ్యూరో, జూలై 03 (జనం సాక్షి)** వరంగల్ ఈస్ట్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్ణీత గడువులోగా 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా ఖచ్చితంగా నిబంధనలు పాటిస్తూ ప్రతి బీఎల్ఓ తమ పోలింగ్ కేంద్ర పరిధిలోని ప్రతి ఇంటిని స్వయంగా సందర్శించి ఓటరు వివరాలను నమోదు చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో పేరు మిస్ కాకుండా చూడాలని, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, ఇతర సవరణలను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ ఈస్ట్‌లో ఇప్పటివరకు ఎంత శాతం ఎస్ఐఆర్ నమోదు పూర్తయిందో, ఏ ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయో ఈఆర్ఓలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ద్వారా రూపొందించే ఓటరు జాబితా పారదర్శకంగా, లోపాలు లేకుండా, నాణ్యతతో కూడినదిగా ఉండాలని, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా పునాది అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



## -ట్రాన్స్‌జెండర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి

వరంగల్ ఈస్ట్ పరిధిలో కొందరు ట్రాన్స్‌జెండర్లు ఎస్ఐఆర్ నమోదుకు ముందుకు రావడంలో సంకోచిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన కలెక్టర్ ప్రతి పౌరుడికి ఓటు హక్కు రాజ్యాంగబద్ధమైన హక్కు అని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లు కూడా దేశ పౌరులేనని, వారిలో ఉన్న అపోహలను తొలగించి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించి 100 శాతం నమోదు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. సంధ్యారాణి,అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, వరంగల్ ఆర్డీవో సుమ తో పాటు సంబంధిత అధికారులు సూపర్వైజర్లు , బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

# 15 రోజులలో ఎస్ఐఆర్ సర్వే పూర్తి చేయాలి

నియోజకవర్గ అబ్జర్వర్ పద్మావతి



**స్టేషన్ ఘన్‌పూర్, జూలై 03 ( జనం సాక్షి ) :** ఎస్ ఐ ఆర్-2026 లో భాగంగా 15 రోజులలో ఎస్ఐ ఆర్ సర్వే పూర్తి చేయాలని స్టేషన్ఘన్పూర్ నియోజ కవర్గ అబ్జర్వర్ పద్మావతి తెలిపారు. నియోజకవ ర్గంలోని స్టేషన్ ఘన్పూర్, చిల్పూర్, ధర్మసాగర్ మండలాలను శు క్రవారం పరిశీలించారు. స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని పిఎస్ 116, పిఎస్ 111 బూత్ లను నియోజకవర్గ అబ్జర్వర్ పద్మావ తి, ఎస్ ఐ ఆర్ స్పెషల్ టీం సందర్శించడం జరిగిం ది. ఈ సందర్భంగా అబ్జర్వర్ పద్మావతి మాట్లాడు తూ బూత్ లెవెల్ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ప్రతి బిఎల్ఓ100 శాతం ఎన్యుమరేషన్ ఫారం లో డిస్ట్రిబ్యూషన్, కలెక్షన్ రాబోయే పది హేను రోజులలో పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపురం ఎన్నికల నమోదు అధికారి, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో కిరణ్ ప్రకాష్, తహసిల్దార్లు స్వప్న, విజయ్ కుమార్, బావ్ సింగ్, గిరిధావర్లు శ్రీకాంత్, సతీష్, ఆపరేటర్ మహిపాల్ రెడ్డి, సూపర్వై జర్లు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# వేదఘోషతో మార్మోగిన బాసర దత్త విజయానంద తీర్థ స్వామీజీ ప్రత్యేక పూజలు

**బాసర, జూలై 3 (జనం సాక్షి)** నిర్మల్ జిల్లా విద్యకు అధిష్ఠాన దేవత శ్రీ జ్ఞాన సరస్వతి క్షేత్రం శుక్రవారం వేదమంత్రాలతో ప్రతిధ్వనించింది. మైసూర్ అవధూత దత్తపీఠ ఉత్తరాధికారి పూజ్య శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీలి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక సందేశమిచ్చారు. ఉదయం ఆలయానికి విచ్చేసిన స్వామీజీకి ఈవో అంజనాదేవి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు పూర్ణకుంభం, మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. స్వామీజీ రాకతో ఆలయ ప్రాంగణమంతా "ఓం శ్రీం హ్రీం సరస్వత్యై నమః" అనే సరస్వతీ బీజాక్షర మంత్రోచ్ఛారణలు, వేదఘోషతో మారుమ్రోగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామీజీ దర్శనం చేసుకున్నారు.

అమ్మవారి అంతరాలయంలో స్వామీజీ స్వయంగా సరస్వతీ బీజాక్షర మంత్రాన్ని ఉచ్చరిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు, వేద పండితులు ఆయనతో కలిసి భక్తిశ్రద్ధలతో జపం చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక హారతులు సమర్పించారు.

## బీజాక్షర జపం వల్ల మేలు

వేద ఆశీర్వచన మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామీజీ వేద పండితులకు, అర్చకులకు శేష వస్త్రం, ఫల పుష్పాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేద



మంత్రాలు, బీజాక్షరాల్లో నిక్షిప్తమైన దైవీశక్తి గురించి వివరించారు. బీజాక్షర జపం మనసుకు ఏకాగ్రత, జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పవన్ చంద్ర, ఆలయ ఏఈఓ గంగ శ్రీనివాస్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దత్త మందిరానికి శంకుస్థాపన

అనంతరం స్వామీజీ ఆలయానికి 1 కిలోమీటర్ దూరంలో, కమ్మ సంఘం ప్రక్కన నూతనంగా నిర్మించనున్న దత్తాత్రేయ స్వామి మందిరం, పాదుకా క్షేత్రానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.

# మహనీయుల ఆశయాలను నేటి తరానికి తెలుపుదాం



**బచన్నపేట జులై 3 ( జనం సాక్షి):** నేటి తరానికి మహనీయుల ఆశయాలను తెలుపుదామని ఆ బాధ్యత మన అందరి పై ఉన్నదని బహుజన సమాజ్వాది పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు జలగం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తమ్మడి నవీన్ కుమార్ అధ్యక్షతన సమీక్ష సమావేశం ముఖ్య అతిథిగా బీఎస్పీ జనగాం జిల్లా అధ్యక్షులు జలగం ప్రవీణ్ పాల్గొని మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను గ్రామ గ్రామానికి తీసుకొని సామాజిక పరివర్తన ఉద్యమం తీసుకపోవాలి అని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మబ్బు ఉదయ్, జిల్లా కార్యదర్శి చిలుముల అర్జున్,జిల్లా కోశాధికారి తాంద్ర అఖిల్,జనగాం నియోజకవర్గ, అధ్యక్షురాలు గంధమల్ల నవనీత,జిల్లా నాయకులు అభిషేక్ జోషి,గంధమల్ల చందు,కనకం సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించాలి

జనగామ ప్రతినిధి, జులై 5(జనంసాక్షి ): ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఈఓ కార్యాలయ ప్రత్యేక బృందం. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, బీఎల్ఓల పనితీరుపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ. పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించాలని సీఈఓ కార్యాలయ ప్రత్యేక బృందం ప్రతినిధి పద్మావతి అన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (జజూ), తెలంగాణ కార్యాలయం నుంచి వచ్చిన ప్రత్యేక బృందం శుక్రవారం, జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌జీడీసీ పద్మావతి నేతృత్వంలోని ప్రత్యేక బృందం జనగామ పట్టణంలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 254, 259, 270 పరిధులతో పాటు ఘనపూర్ (స్టేషన్) మండలంలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 111, 116 పరిధిలో జరుగుతోన్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఇంటింటి సర్వే, బీఎల్ఓలు నిర్వహిస్తోన్న విధులు, ఓటర్లకు అందిస్తున్న అవగాహనను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో బీఎల్ఓలు, సూపర్వైజర్లు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని బృందం ప్రతినిధి సూచించారు. ప్రతి అర్హ ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని, ఇంటింటికీ వెళ్లి ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి ఫారాల పంపిణీ పూర్తి చేయాలని, ఫారాలను సక్రమంగా నింపేలా అవసరమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఓటర్ల వివరాలను నమోదు చేసే సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలని, ప్రతి వివరాన్ని సంబంధిత ఆధారాలతో ధృవీకరించి నమోదు చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు (లేదా) ద్వంద్వ నమోదులు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. బీఎల్ఓ యాప్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ, క్షేత్రస్థాయి సమాచారాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో ప్రత్యేక బృందం పలు ఇళ్లను సందర్శించి, ఓటర్లతో నేరుగా మాట్లాడి, ఫారాలు అందాయా? సర్వే నిర్వహించారా? వివరాల పూరింపు సక్రమంగా చేశారా? అనే అంశాలపై ఆరా తీశారు. అలాగే ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ అవసరమైన సూచనలు చేశారు. ఈ పరిశీలనలో జనగామ ఈఆర్ఓ, ఆర్డీఓ గోపీరాం, ఏఈఆర్ఓ తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఘనపూర్ (స్టేషన్) ఈఆర్ఓ, ఆర్డీఓ కిరణ్ ప్రకాష్, ఏఈఆర్ఓ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



# ఈర్యతండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నారావుపేట, జులై 3 ( జనం సాక్షి):** చెన్నారావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఈర్యతండలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వరంగల్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఇదే తండాకు చెందిన ధరంసోత్ ఈరమ్మ, గుగులోత్ శ్రీదేవిలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యత ప్రమాణాలతో ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గుగులోతు ఈర్యనాయక్, వార్డు సభ్యులు ముడు రమేష్, కుండె కుమారస్వామి, రమేష్, యాకూబ్, శ్రీను, రాజేందర్, బీక్యా, నాని, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్ఏ విద్యార్థి నాయకుడిపై కుట్రలు

- మండలంలోని ప్రైవేట్ పాఠశాలల దోపిడిని ప్రశ్నిస్తే బెదిరింపులా ?
- పోలీసులను మ్యానేజ్ చేసి విద్యార్థి నాయకుడి పై అక్రమ కేసు చేసేలా కుట్రలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు
- ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపంలో విద్యార్థి నాయకుడు బలి కావాలా ?

**కమలాపూర్, జులై 03 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్,ఫీజుల దోపిడిని అరికట్టాలని డిఎస్ఏ విద్యార్థి సంఘం నాయకుడు ఉప్పుల శివ గత మూడు సంవత్సరాలుగా పోరాటం నిర్వహిస్తున్నాడు. 2026 - 2027 విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు అమ్ముతున్నారని అందిన సమాచారం తో విద్యార్థి నాయకుడు శివ అంబాల గ్రామంలోని సాకేత పాఠశాలకు వెళ్లగా పాఠశాలకు సంబంధించిన బ్రౌచర్ తో పాఠశాలకు ఆనుకుని ఒక బుక్ స్టాల్ ఏర్పాటు చేసుకుని అక్కడే పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారని గుర్తించి మండల విద్యాధికారి కి సమాచారం ఇచ్చి ఆ బుక్ స్టాల్ ను సీజ్ చేయించాడు. పాఠశాల యాజమాన్యం నువ్వు ఏం చేసుకుంటావో చేసుకోమని శివ పై దురుసుగా మాట్లాడినట్టు ఆయన ఆరోపణలు చేశారు. మండల విద్యాధికారి సీజ్ చేసిన బుక్ స్టాల్ ను మళ్ళీ ఓపెన్ చేయించి దర్జాగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారు. శనిగరం గ్రామంలో శ్రీచైతన్య పాఠశాలలో కూడా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు అమ్ముతున్నారని పాఠశాలలో సరైన వసతులు,ప్రహరీ గోడ, ఫైర్ సేఫ్టీ లేదని పాఠశాల వాహనాల డ్రైవర్లకు హెవీ లైసెన్స్ లేదని వెంటనే శ్రీచైతన్య పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని శివ అధికారులను డిమాండ్ చేశారు. మండల విద్యాధికారి కి సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకున్న విద్యాధికారి ఎక్కువ మొత్తంలో పాఠ్యపుస్తకాలు ఉండడం చూసి ఆ గదిని సీజ్ చేయాలని ఆదేశించారు. దీంతో మిగతా పాఠశాలలపై విద్యార్థి నాయకుడు శివ ఎక్కడ ఎక్కు పెడతాడో అని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పోలీస్ అధికారులతో సంధి కుదుర్చుకుని అక్రమ కేసులు పెట్టాలని



చర్చించుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నడిపిస్తున్నారని ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతారా ? ఇదేం పద్ధతి. వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ సరైన వసతులు ఏర్పాటు చేయకపోగా,విద్యార్థులు ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణం కూడా మండలంలో ఏ ఒక్క పాఠశాలకు లేని పరిస్థితి. మండల విద్యాధికారి ఏం చేస్తున్నట్టు. ప్రైవేటు పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారా ? అధికారుల లోపం, ప్రైవేట్ పాఠశాలల దోపిడిని ప్రశ్నిస్తే కేసులు పెడతారా ? శివ పై అక్రమ కేసు పెట్టాలని చూస్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని పలు విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల ఇండ్ల కూల్చివేతలా?

అన్నారు. గత ఐదేళ్ళుగా అక్కడ పేదలు సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించి గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని అన్నారు. గుండ్ల సింగారంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్ల స్థలాలు కేటాయించి, పట్టాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం మొండివైఖరి వీడకపోతే కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భూపోరాటాలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యురాలు మంద సదాలక్ష్మి, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహా, సిపిఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు వుట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, బత్తిని సదానందం, మునిగాల బిక్షపతి, గ్రామ పెద్దలు గాదె మొగిలి, జన్ను కృష్ణ, సిపిఐ నాయకులు మాలోత్ శంకర్ నాయక్, గుంటి రాజేందర్, పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, మామునూరి దామోదర్, పూజారి నరేందర్, కేతపాక ప్రసాద్, తాటికొండ ప్రశాంత్, మాలోత్ మంగ, నలువాల సంధ్య, తాటికంటి మమత, గుంటి రజిత, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భూపోరాట కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మహత్య చేసుకున్న దంపతుల కుటుంబ సభ్యులకు పెద్ది పరామర్శ

**చెన్నారావుపేట, జులై 3 ( జనం సాక్షి):** రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన దంపతుల కుటుంబ సభ్యులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన బుడిగె రవికుమార్, శిరీష దంపతులు ఘట్కేసర్ సమీపంలోని బీబీనగర్ రైల్వే ట్రాక్ వద్ద గురువారం రాత్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. విషయాన్ని తెలుసుకున్న ఆయన శుక్రవారం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇద్దరి మృతికి గల కారణాలను తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు. ఆయన వెంట పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్, నెక్కొండ మాజీ వైస్ ఎంపీపీ సారంగపాణి, మాచర్ల శరత్ చంద్ర గౌడ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడిగా చిట్యాల సాగర్



**నూగూరు వెంకటా పురం జూలై 3(జనం సాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వెంకటాపురం మం డల అధ్యక్షుడిగా ఉప్పేడు వీరాపురం గ్రామ పంచా యతీ వెంగళరా వుపేట గామానికి చెందిన చిట్యాల సాగర్ ను నియమించారు. సాగర్ కు నియామక పత్రాన్ని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టెవాడ తిరుపతి నియమాక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ సీతక్కకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, మండల కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పర్వతగిరి కాంగ్రెస్ పార్టీలో కలకలం

మండల కేంద్రంలో ఒక నేత సాగిస్తున్న కమీషన్ల దందా, ఏకఛత్రాధిపత్యంపై స్థానిక కాంగ్రెస్ శ్రేణులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు షాడోలా మారిన ఆ వ్యక్తి, మండలంలోని అన్ని వ్యవస్థలను తన గుప్పిట్లోకి తీసుకొని అవినీతికి పాల్పడుతున్నారని సమావేశంలో బహిరంగంగా ఆరోపించారు. పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి పనులకు, సర్పంచుల వర్కులకు సంబంధించిన నిధులు, బిల్లులు మంజూరు కావాలంటే సదరు నేతకు ఖచ్చితంగా 5 శాతం కమీషన్ ఇచ్చుకోవాల్సి వస్తోందని కొందరు సర్పంచ్ లు మండిపడ్డారు.పోలీస్ స్టేషన్ పరిధిలోకి ఏ కేస్ వచ్చినా, ఆఖరికి భార్యాభర్తల గొడవలు మరియు సివిల్ పంచాయతీలు వచ్చినా సరే, ఈ నేత జోక్యం చేసుకుని పోలీస్ స్టేషన్ పరిధిలో డిపాజిట్లు స్వీకరించి స్వయంగా సెటిల్‌మెంట్లు చేస్తూ దందా సాగిస్తున్నారని ఆరోపించారు.మండలంలో జరుగుతున్న మెరం (మట్టి) తవ్వకాలు, అక్రమ ఇసుక రవాణా దందా మొత్తం సదరు నేత కనుసన్నల్లోనే సాగుతోందని, దీని ద్వారా పెద్ద ఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.మండల రెవెన్యూ ఆఫీస్ పంచాయతీ కార్యాలయాల్లో ఏ చిన్న పని జరగాలన్నా ఆయన అనుమతి ఉండాల్సిందేనని, ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ సమాంతర పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు,రతన్ రావు,ఏనుగల్లు సర్పంచ్ తొర్రి పద్మ, అన్నారం సర్పంచ్ మహేందర్ గౌడ్,చింత నెక్కోండ సర్పంచ్ గాడుదల రమేష్,కల్లెడ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్, గోరు గుట్ట తండా సర్పంచ్ విజయలక్ష్మి భాస్కర్, మాల్యా తండా సర్పంచ్ భూక్య మంజుల శ్రీనివాస్, జిల్లా ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు కోమ్ము రమేష్,మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షురాలు సుల్తానా,సినియర్ నాయకులు బోనగిరి దుర్గేష్,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధే మా లక్ష్యం

అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్ నుంచి సోమిడి వరకు ప్రధాన రహదారి అభివృద్ధి, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థల ఏర్పాటు, ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులు విస్తృతంగా చేపట్టామని తెలిపారు. గతంలో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాల్లో కూడా రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రహ్మత్‌నగర్ మసీదు పరిసర ప్రాంత అభివృద్ధి, మసీదు వద్ద రహదారి నిర్మాణం వంటి పనులను పూర్తి చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. కమిషన్లు లేదా వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల అభివృద్ధే తమ ధ్యేయమని, చేసిన పనిని ప్రజలు గుర్తించి అభినందించడమే తమకు పెద్ద బహుమతిగా భావిస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు. ప్రజల కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తూ ఇదే అంకితభావంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఉచిత యూపీఎస్సీ, సివిల్ సర్వీసెస్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు ప్రతినిధి, జులై 03(జనంసాక్షి) :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణను ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్ లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్, బంజారాహిల్స్, హైదరాబాద్ ద్వారా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష--2027 కు సంబంధించిన సి సాట్ ఉచిత శిక్షణ కార్యక్రమం కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులకు చెందిన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించకుండా ఉండాలని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు



చేసుకోవాలని, దరఖాస్తుల చివరి తేదీ 12 జూలై 2026 అని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 19 జూలై 2026న వరంగల్‌లోని సుబేదారి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన అభ్యర్థులను ఎంపిక చేసి, హైదరాబాద్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారాహిల్స్‌లో ఉచిత వసతి, భోజన సౌకర్యంతో పాటు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు నాణ్యమైన ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని అర్హులైన యువతీ యువకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలు, ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం tsstudycircle.co.in వెబ్సైట్ ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డెవలప్మెంట్ అధికారి కొమురయ్య, ఏవో అల్లం రాజ్ కుమార్, ఎస్ఓ లాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో ఆరు ఆవులు మృతి

- బాధితులకు 4లక్షలు నష్టపరిహారం చెల్లించాలి
- సిపిఎం పార్టీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్



**ములుగు, జూలై03 (జనం సాక్షి):** ములుగు మండలం లోని సర్వాపూర్ గ్రామానికి చెందిన జాజ రామయ్య, తిరుపతి సమ్మికేసు, భూక్యా లచ్చులు, నర్సింగరావు అనే రైతు లకు చెందిన ఆరు ఆవులు రోజు వారి మేతకు పోయే క్రమంలో సర్వాపూర్ తుమ్మల కుంట శివారు లో బుధవారం ఉదయం మేస్తుండగా కరంట్ పోల్ కు ఉన్నా సపోర్ట్ వైర్ కు విద్యుత్ ప్రవహించడం తో ఆరు ఆవులు అక్కడికక్కడే మృతి చెందటం జరిగింది. వాటివిలువ 4 లక్షలు పైన ఉంటుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు గుండెబోయిన రవిగౌడ్ మరియు బిక్కినేని కొండల్ రావు మాట్లాడుతూ బాధిత రైతు లు దుఃఖం లో మునిగి పోయారని మృతి చెందిన ఆవుల తోనే వ్యవసాయం చేసుకునే కుటుంబాలు,ఆవులు మృతి చెందటం తో దిక్కు తోచకుండ ఉన్నారని ఈ విషయం పైన బాధిత రైతులు కరంట్ మరియు పశు వైద్యులకు పిర్యాదు చేయగ వారు కూడ వచ్చి సంఘటనస్థలం కు రావడం జరిగిందని బాధితకుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని సిపిఎం నాయకులు గుండెబోయిన రవిగౌడ్, బిక్కినేని కొండల్ రావు లు విద్యుత్ అధికారులకు జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.

## యూజీడీ ప్రాజెక్టు పురోగతిపై

# కేఎఫ్‌డబ్ల్యూ వీడియో కాన్ఫరెన్స్

- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న

**వరంగల్ ఎంజీఎం, జూలై 3(జనంసాక్షి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టనున్న సమగ్ర అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టు పురోగతిపై కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధులు శుక్రవారం న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న నగరం నుంచి పాల్గొన్నారు. ఈ సమావేశంలో యూజీడీ ప్రాజెక్టు అమలులో భాగంగా చేపడుతున్న పర్యావరణ, సామాజిక ప్రభావాల అంచనా అధ్యయనం పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఈఎస్ఐఏ అధ్యయనానికి సంబంధించి ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సంస్థ క్షేత్రస్థాయి సర్వే చేస్తున్నదని త్వరలో అవసరమైన ఆమోద ప్రక్రియలు పూర్తి చేసి



యూజీడీ ప్రాజెక్టును టెండర్ దశకు తీసుకెళ్లనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ప్రాజెక్టు అమలుతో నగరంలో ఉత్పత్తి అవుతున్న మురుగునీటిని శాస్త్రీయ పద్ధతిలో సేకరించి శుద్ధి చేయడం, చెరువులు, కుంటలు, సహజ జలవనరులను కాలుష్యం నుంచి రక్షించడం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమగ్ర మురుగునీటి నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయడం ప్రధాన లక్ష్యాలని సమావేశంలో వివరించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, సామాజిక ప్రభావాల నివారణ, ప్రాజెక్టు అమలులో ప్రజల భాగస్వామ్యం, పునరావాసం అవసరమైతే అనుసరించాల్సిన విధివిధానాలు, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రాజెక్టు అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీడీఎంఏ అదనపు డైరెక్టర్ త్రిలేశ్వర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఈపీటీఆర్ఐ ప్రతినిధి భవాని, కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధులు యూనస్ నోబాకర్, కిరణ్, ఎంకే బిల్డ్ కన్సల్టెంట్ ప్రతినిధి కె.ఎం. చంద్, ఈఈలు రవికుమార్, మహేందర్, సంతోష్‌బాబు, సంజయ్, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ములుగు ప్రతినిధి, జులై 03(జనంసాక్షి) :** వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు, రైతులు మరియు వినియోగదారులు విద్యుత్ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్), టీజీఎన్‌పీడీసీఎల్, ములుగు కన్నా రాజు విజ్ఞప్తి చేశారు. 'తడి చేతులతో మోటార్ స్టార్టర్లను లేదా ఇతర విద్యుత్ పరికరాలను ఆన్/ఆఫ్ చేయరాదు. సర్వీస్ వైర్లకు అతుకులు లేకుండా, నాణ్యమైన వైర్లనే ఉపయోగించాలి. పగిలిన స్విచ్‌లు, దెబ్బతిన్న ప్లగ్‌లు వెంటనే మార్చాలి. విద్యుత్ పరికరాలకు మరమ్మతులు చేసే ముందు తప్పనిసరిగా మెయిన్ స్విచ్‌ను ఆఫ్ చేయాలి. తెగిపోయిన విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదు. వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి, సమీప సబ్‌స్టేషన్‌కు లేదా 1912 టోల్-ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలి. ప్రజల అప్రమత్తత, విద్యుత్ భద్రతా నియమాల పట్ల అవగాహనతోనే విద్యుత్ ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ విద్యుత్ శాఖకు సహకరించాలని డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్), టీజీఎన్‌పీడీసీఎల్, ములుగు విజ్ఞప్తి చేశారు.

## యువతి వివాహానికి బియ్యం ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, జూలై 3 ( జనం సాక్షి):** యువతి వివాహానికి ఆర్థిక సహాయంగా చెన్నారావుపేట వార్డు సభ్యులు మూడు రమేష్ నాయక్ బియ్యాన్ని పంపిణీ చేశారు. చెన్నారావుపేట గ్రామంలోని ఈర్య తండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు బాదావత్ రవి నీలమ్మ దంపతుల కుమార్తె లాస్య వివాహానికి ఆర్థిక సహాయంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మూడు బద్రునాయక్, నాయకులు గుగులోతు రాజు, రాజేందర్, రమేష్, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిక్కు గురుద్వారాను సందర్శించిన డీఐజీ సన్‌ప్రీత్ సింగ్

**నెక్కొండ, జులై 3 (జనం సాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని వరంగల్ రేంజ్ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్, డీఐజీ శుక్రవారం రోజు తమ తల్లిదండ్రులతో కలిసి నెక్కొండ మండలంలోని అప్పలరావుపేట సమీపంలో ఉన్న చారిత్రాత్మక సిక్కు గురుద్వారాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుద్వారాలో భద్రపరిచి ఉన్న సుమారు 200 సంవత్సరాల నాటి పురాతన పవిత్ర గ్రంథాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం గురుద్వారా నిర్వాహకులు, సిక్కు సంఘ సభ్యులతో గురుద్వారా చరిత్ర, ఆధ్యాత్మిక విశిష్టత, అలాగే పురాతన గ్రంథం యొక్క ప్రాముఖ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. గురుద్వారాలోని ఆధ్యాత్మిక వాతావరణాన్ని అభినందించిన డీఐజీ , ఇలాంటి చారిత్రక, ఆధ్యాత్మిక వారసత్వ సంపదను భావితరాలకు అందించేలా సంరక్షించాల్సిన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ నెక్కొండ , ఎస్సై నెక్కొండ, చెన్నారావుపేట పాల్గొన్నారు.



## వ్యాపార సంస్థలు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి

- డిఆర్ఎఫ్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో సమావేశం



**వరంగల్ ఎంజీఎం, జూలై 3(జనంసాక్షి):** నగరంలోని వ్యాపార సంస్థలు (కమర్షియల్ నిర్మాణాలు) ఫైర్ సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటించాలని బల్దియా కమిషనర్ టి వెంకన్న అభిప్రాయపడ్డారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో డిఆర్ఎఫ్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డి ఆర్ ఎఫ్ అధికారులు ప్రతి నెల కచ్చితంగా పీరియాడికల్ తనిఖీలు చేపట్టాలని, నగరంలోని కమర్షియల్, రెసిడెన్షియల్ వాసులు ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించి రక్షణ పరికరాలు ఏర్పాటు చేసుకునేలా వారికి నోటీసులు అందజేసి స్నేహ పూర్వక వాతావరణం లో అవగాహన కల్పించాలని, నగర వ్యాప్తం గా ఫుట్ పాత్ లపై వ్యాపారాలు నిర్వహించకుండా అవగాహన కల్పించాలని, నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ వారి సహకారం తో తొలగించాలని, ప్రభుత్వ కార్యాలయాల పై అతికించిన వివిధ రకాల పోస్టర్ లను శానిటేషన్ సిబ్బంది సహకారం తో తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యం లో సమాచారం లో జాప్యాన్ని నివారించడానికి ఇంజ నీరింగ్ టౌన్ ప్లానింగ్ డి ఆర్ ఎఫ్ అధికారులకు వాకీ టాకీ లను అందజేయడం జరుగు తుందని, డి ఆర్ ఎఫ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రిని వసతులను కల్పించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. నగరం లో భవన నిర్మాణాలకు అనుసరిస్తున్న విధి విధానాలను, నిర్మాణ క్రమం లో పాటించాల్సిన ఫైర్ సేఫ్టీ నిబంధనలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత ల తీరు ను సిటీ ప్లానర్ ను అడిగి తెలుసుకున్నారు. డి ఆర్ ఎఫ్ కంట్రోల్ రూం ను ఐసిసిసి కేంద్రం లో ఉండేలా ఏర్పాటు చేసి ఐ సి సి సి నియంత్రణలో పని చేసేలా చూడాలని, డి ఆర్ ఎఫ్ అధికారులు ప్రతి రోజు ఐ ఎం డి ( భారత వాతావరణ శాఖ) వారు అందించే వాతావరణ సమాచారాన్ని తెలుసుకుంటూ అందుకు సన్నద్ధం గా ఉండాలని అన్నారు. ఈ సమావేశం లో అదనపు కమిషనర్ జోనా ఎస్ ఈ రాజ్ కుమార్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఎస్ ఎఫ్ ఓ రాజేశ్వర్ రావు, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రమశిక్షణ, పరిశుభ్రతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలి

**అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినజిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**



**హనుమకొండ, ప్రతినిధి, జూలై 3 (జనం సాక్షి) :** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాల పరిసరాల పరిశుభ్రత అలవర్చేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మడికొండలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమలు, భోజనశాల, తాగునీటి సౌకర్యాలు, తరగతి గదులు, వసతి గృహాలు, మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భోజనశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్న తీరును, ఆహార నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్లలో పారిశుధ్య లోపాలను గమనించి సంబంధిత అధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీలో జిల్లా ప్లానింగ్ అధికారి, కాజీపేట తహసీల్దార్ రాజు , ప్రిన్సిపాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పీహెచ్‌సీలో నిర్లక్ష్యానికి నిదర్శనం..

**వానలో తడుస్తున్న లక్షల విలువైన వాటర్ ప్లాంట్..**

**మహబూబాబాద్ ప్రతినిధి, జూలై 3 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో రోగుల కోసం లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధి (వాటర్ ప్లాంట్) అధికారుల నిర్లక్ష్యంతో వానలో తడుస్తూ పాడైపోయే పరిస్థితి నెలకొంది. ఆసుపత్రి భవనం పైకప్పు దెబ్బతినడంతో వర్షపు నీరు నేరుగా వాటర్ ప్లాంట్‌పై పడుతున్నా, సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ, స్థానిక స్థాయిలో నిర్లక్ష్యం కారణంగా కనీస సౌకర్యాలు కూడా సక్రమంగా నిర్వహించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి నిర్వహణకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ, పైకప్పు మరమ్మతులు, రోగుల సౌకర్యాలపై తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ




వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆసుపత్రి ఆస్తులను పరిరక్షించే బాధ్యతను కూడా నిర్వర్తించాలని స్థానికులు కోరుతున్నారు. వెంటనే దెబ్బతిన్న షెడ్డు మరమ్మతులు చేపట్టి, వాటర్ ప్లాంట్‌ను రక్షించడంతో పాటు ఆసుపత్రిలోని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**నెక్కొండ జూలై 3 (జనం సాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని వరంగల్ డీసీసీ బ్యాంక్, నెక్కొండ శాఖ ఆధ్వర్యంలో, నాబార్డ్ (నాబార్డ్ ) ఆర్థిక సహకారంతో, నెక్కొండ గ్రామంలో ఒక ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం (ఫైనాన్సియల్ లీటరసీ ప్రోగ్రాం - ఎఫ్ ఎల్ సి ) నిర్వహించబడింది. ప్రజలకు బ్యాంక్ ఖాతాలు తెరవడం, వివిధ రకాల డిపాజిట్లు, బ్యాంక్ అందిస్తున్న ఇతర సేవల గురించి అవగాహన కల్పించారు. పీఎంజేజేబివై (ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన), పి ఎం ఎస్ బి వై (ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన) వంటి పథకాల గురించి వివరించారు. రీ - కేవైసీ, సి - కేవైసీ ల ప్రాముఖ్యతను తెలియజేశారు. 'రాణి రుద్రమ డిపాజిట్ స్కీమ్' గురించి వివరిస్తూ, దీనిపై గరిష్టంగా 8.10% వడ్డీ లభిస్తుందని తెలిపారు. డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలని మరియు బ్యాంక్ అందిస్తున్న మొబైల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ వినీత, అసిస్టెంట్ మేనేజర్లు గురపు నితిన్, ఇ. తిరుపతి మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.